క్లుప్తంగా

నియామక పత్రం అందజేత


నియామకపత్రం అందజేస్తున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ

భువనగిరిటౌన్ : తెలంగాణ మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా కమిటీని నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెపాక వెంకన్న మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా అధ్యక్షుడిగా మహేష్, ప్రధాన కార్యదర్శిగా కొండపల్లి సురేష్ లకు పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ నియామక పత్రాలను అందజేశారు.

హామీల అమలులో విఫలం


వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు

ఆలేరురూరల్ : హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. మంగళవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లతో పాటు ఇళ్ల స్థలాలు ఇవ్వాలన్నారు. అనంతరం ఆర్ఐ పూర్ణచందర్ రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చొడబోయిన కనకయ్య, పి.ప్రవీణ్, పరుశరాములు, తెడ్డు ఆంజనేయులు, దార ఓదయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

బీటీరోడ్డు నిర్మించాలి


నిరసన తెలుపుతున్న నాయకులు

వలిగొండ : మండలంలోని గోపరాజుపల్లి నుంచి దుప్పెల్లి వరకు ఉన్న మట్టి రోడ్డును బీటీ రోడ్డుగా నిర్మించాలని సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో గోపరాజుపల్లి వద్ద నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. గోపరాజుపల్లి నుంచి దుప్పల్లి వరకు ఉన్న మట్టి రోడ్డుతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. వెంటనే భువనగిరి,ఆలేరు ఎమ్మెల్యేలు స్పందించి నూతన బీటీ రోడ్డును నిర్మాణం చేపట్టే విధంగా నిధులు మంజూరు చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏనుగుల నరసింహ, ఏటెల్లి నరసింహ, కందుల భిక్షం, లింగయ్య, సలిగంజి నరసింహ, బాలగోని రాజు, భూపతి రాములు, రుద్రపల్లి రామలింగం, కందుల మత్స్యగిరి, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

బీబీనగర్ : ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గోళి సంతోష్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మల్లగారి శ్రీనివాస్ పిట్టల అశోక్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, మిట్టు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ఆత్మకూరు(ఎం): మండలంలోని కొరటికల్‌లో శ్రీ శంభులింగేశ్వర ట్రాక్టర్ అసోసియేషన్ సమావేశాన్ని మంగళవారం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చిన్నం బద్రి, కార్యదర్శిగా రాగటి సురేందర్ గౌడ్ ఎన్నికయ్యారు.

క్రీడా దుస్తులు పంపిణీ


క్రీడా దుస్తులు పంపిణీ చేస్తున్న ఎంఈఓ

వలిగొండ : మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం రావుల నేత్ర సహకారంతో క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆలకుంట్ల శ్రీనివాస్, గోవిందమ్మ, జిలాని, మునగపాటి వరమ్మ, మామిడి కవిత, ప్రశాంతి, ఉష్రశ్రీ, కనకమ్మ పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ మార్చాలి

భువనగిరి : పట్టణంలోని 16వ వార్డులో నివాసాల మధ్య ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను మరో చోటుకు మార్చాలని కోరుతూ డీవైఎఫ్ఐ పట్టణకమిటీ ఆధ్వర్యంలో మంగళవారం విద్యుత్ ఏఈ సాయికృష్ణకు వినతి పత్రం అందజేశారు. అనంతరం సంఘం నాయకులు మాట్లాడారు. వినతి పత్రం అందజేసిన వారిలో నాయకులు ఎండీ సాజిద్, షేక్ రియాజ్, ఎండీ సోహెల్, సల్మాన్, రజాక్ పాల్గొన్నారు.

లక్ష్యం.. వందశాతం

- పన్ను వసూళ్లపై దృష్టిసారించిన మున్సిపల్ అధికారులు
- 12 ప్రత్యేక బృందాల ఏర్పాటు
- ఇప్పటివరకు 38శాతం వసూలు
- మార్చి 31తో ముగియనున్న గడువు

భువనగిరి : మున్సిపాలిటీకి ప్రధాన ఆదాయ వనరైన పన్ను వసూలుపై మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మార్చితో ముగియనుండడంతో గడువు లోపు వందశాతం పన్ను వసూలు చేసేందుకు ఇటీవల మున్సిపల్ ప్రత్యేక అధికారి, అదనపు కలెక్టర్ గంగాధర్ మున్సిపల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రత్యేక కార్యాచరణ రూపొందించారు. ఇందులో భాగంగా పన్ను వసూళ్లకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖలతో పాటు నివాస, నివాసేతర నిర్మాణాల నుంచి ఆస్తి పన్ను వసూలు చేయడంపై అధికారులు దృష్టిసారించారు. పన్ను బకాయిదారులకు అవసరమైతే నోటీసులు సైతం జారీ చేస్తున్నారు. పెద్ద మొత్తంలో పన్ను ఉన్న వారు ఒత్తిడికి గురికాకుండా విడుతల వారీగా చెల్లించే విధంగా ప్రోత్సహిస్తున్నారు. అయితే భువనగిరి మున్సిపాలిటీలో పన్ను వసూలు చేయాల్సిన మొత్తం ఆస్తుల సంఖ్య 15,084గా ఉంది. మొత్తం రూ 10.05 కోట్లు వసూలు కావాల్సి ఉండగా ఇప్పటివరకు రూ.3.83 కోట్లు మాత్రమే వసూలయ్యాయి. ఇంకా రూ. 6 కోట్లకు పైగా వసూలు కావాల్సి ఉంది.


పన్ను వసూలు చేస్తున్న మున్సిపల్ సిబ్బంది

ముంచుకొస్తున్న గడువు..

2024–25 ఆర్థిక సంవత్సరానికి ఇంకా కేవలం 53 రోజులు మాత్రమే ఉంది. ఇప్పటి వరకు భువనగిరి మున్సిపాలిటీలో రావాల్సిన ఆస్తి పన్ను బకాయిలు సగం కూడా వసూలు కాలేదు. దీంతో పన్ను వసూలు కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు. పట్టణంలోని 35 వార్డుల్లో నివాస గృహాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, వ్యాపార, వాణిజ్య సముదాయాల నుంచి పన్ను వసూలు కోసం 12 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. గతంలో 9 బృందాలు ఉండగా ఈ సారి కొత్తగా 3 బృందాలను ఏర్పాటు చేశారు. ఒక్కో బృందంలో బిల్లు కలెక్టర్, వార్డు ఆఫీసర్‌తో పాటు సహాయకులు ఉన్నారు. వీరు ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు పన్ను వసూలు చేస్తున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం లో లక్ష్యం మేరకు పన్ను వసూళ్లు చేయడానికి ఇంకా కొద్ది రోజులు మాత్రమే గడువు మిగిలిఉంది. మార్చి నెలాఖరుతో ఆర్థిక సంవత్సరం ముగియనుండడంతో వంద శాతం ఆస్తి పన్ను వసూళ్లు సాధించడమే ల క్ష్యంగా అధికారులు ముందుకు వెళ్తున్నారు.

ప్రజలు సహకరించాలి

మున్సిపాలిటీ వందశాతం పన్నులు వసూలు చేసేందుకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశాం. పన్ను వసూళ్ల కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నాం. మున్సిపల్ సిబ్బందికి పన్నులు చెల్లించి పట్టణ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరుతున్నాం.

– రామలింగం, మున్సిపల్ కమిషనర్, భువనగిరి

వైభవంగా లక్ష గాయత్రి మహాయజ్ఞం


గాయత్రి మహాయజ్ఞంలో పాల్గొన్న భక్తులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీ మార్కండేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం లక్ష గాయత్రి మహాయజ్ఞాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో చక్రపూజ, భ్రమరాంభదేవికి సహస్ర కుంకుమార్చన, శివపంచాయతన యజ్ఞం, నైవేద్య నివేదన చేశారు. రాత్రి భద్రావతి, భావనారుషి స్వామి వారి కల్యాణాన్ని వైభోపేతంగా నిర్వహించారు. కల్యాణాన్ని తిలకించడానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయకమిటీ చైర్మన్ సీత సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు భారత అంజనేయులు, ప్రధానకార్యదర్శి అంకం యాదగిరి, సహాయకార్యదర్శి గుర్రం కృష్ణ, కోశాధికారి ఇంజమూరి యాదగిరి, ధర్మకర్తలు చిక్క వెంకటేశం, వనం కృష్ణ, జిట్ట చంద్రమౌళి, మెరుగు యతీనందం, నక్క రాంచంద్రం, ఆయిటిపాముల నాగేశ్, పెండెం పాండు, బడుగు బాలమణి, గుండు జయలక్ష్మి, దునుక పద్మావతి, పొట్టబత్తిని శిరీష, కల్యాణకర్తలు, అర్చకులు పాల్గొన్నారు.


కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు

మహా ప్రదర్శనను జయప్రదం చేయాలి


మోత్కూరు : పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

వలిగొండ : ఈ నెల 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న లక్ష డప్పులు – వేల గొంతులు ప్రదర్శనను విజయవంతం చేయాలని బీజేపీ ఎస్సీ మోర్చా సెల్ మండల అధ్యక్షుడు పల్లెర్ల నర్సింహా అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బోళ్ల సుదర్శన్, ఏలే చంద్రశేఖర్, కణతాల అశోక్ రెడ్డి, డోగిపర్తి సంతోష్, బచ్చు శ్రీనివాస్, దయాకర్, వెంకటేశం, రంజిత్ రెడ్డి, శివకుమార్ పాల్గొన్నారు.

మోత్కూరు : ఈ నెల 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న లక్ష డప్పులు – వేల గొంతుల సాంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొంపెల్లి భాస్కర్ అన్నారు. మంగళవారం మండలంలోని పాలడుగు గ్రామంలో మహా ప్రదర్శనకు సంబంధించి పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ కూరెళ్ల రమేష్, జిల్లా అధ్యక్షుడు మహేష్, నాయకులు కాసగల్ల రమేష్, నాగరాజు, కూరెళ్ల శ్రీరాములు, సంగి స్వామి, కొంపెల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : ఈనెల 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న లక్ష డప్పులు – వేల గొంతుకల మహా ప్రదర్శనకు తరలిరావాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మోత్కుపల్లి నవీన్ అన్నారు. మంగళవారం మండలంలోని నర్సాపురం గ్రామంలో లక్ష డప్పులు– వేల గొంతుకల ప్రదర్శకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీన్‌కుమార్, జిల్లా నాయకులు ఎర్రగుంట ప్రభాకర్, ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఇంజ మహేష్, నాయకులు దుబ్బాసి శ్రీను, ప్రకాష్, రాంగాళ్ల శ్రీను, రవిప్రకాష్, విష్ణు, అమరేందర్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ఈ నెల 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న లక్ష డప్పులు – వేల గొంతుకల సాంస్కృతిక మహా ప్రదర్శనకు తరలిరావాలని ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మహా ప్రదర్శనకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జ్ మందుల లింగస్వామి, మండల కన్వీనర్ పందుల భిక్షపతి, నాయకులు గట్టు శ్రీనువాస్, ఇంజమూరి నర్సింహ, విద్యాసాగర్, గట్టు రాములు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

గుండాల : హైదరాబాద్‌లో ఈ నెల 7న నిర్వహించనున్న లక్ష డప్పులు – వేల గొంతుకల సాంస్కృతిక మహా ప్రదర్శనకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను మంగళవారం ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ కూరెళ్ల రమేష్ మాదిగ, జిల్లా అధ్యక్షుడు పి.మహేష్, రాష్ట్ర కార్యదర్శి బైరుపాక నాగరాజు, సంగి స్వామి, బందెల ప్రమోద్, యాదగిరి, పరశురాములు, మధు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.


రాజాపేట : పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు


ఆత్మకూరు(ఎం)లో..

కనులపండువగా కల్యాణ మహోత్సవం


చౌటుప్పల్: భక్తులకు తాళిబొట్టు చూపిస్తున్న అర్చకుడు


రామన్నపేట : కల్యాణ వేడుకలో పాల్గొని పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీమార్కండేయ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం భద్రావతి భావనారుషి స్వామివార్ల కల్యాణ మహోత్సవాన్ని కనులపండువగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నాట్య కళాభారతి కూచిపూడి నాట్యనిలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు గోశిక నర్సింహ, ఉపాధ్యక్షులు గంజి వెంకటేశం, బడుగు సుజాత, ప్రధాన కార్యదర్శి గోశిక భావనారుషి, కోశాధికారి సుంచు రాజు, మాజీ కౌన్సిలర్లు పోలోజు శ్రీధర్‌బాబు, బొడిగె అరుణ, తాడూరి శిరీష, ప్రతినిధులు వనం హరికృష్ణ, గోశిక పూర్ణచందర్, రుద్ర యాదగిరి, పాపని రామకృష్ణ, అప్పం జనార్ధన్, నోముల శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని సిరిపురం గ్రామంలోని శ్రీ భక్తమార్కేండేయ, వెల్లంకి శ్రీ శంభులింగేశ్వరస్వామి దేవాలయాల ప్రాంగణాల్లో మంగళవారం భద్రావతీ సమేత శ్రీ భావనారుషి స్వామివార్ల కల్యాణ మహోత్సవ వేడుకలను కనులపండువగా నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. వేడుకల్లో ఆలయచైర్మన్లు వనం సత్తయ్య, రాపోలు విశ్వనాదం, నిర్మాణకమిటీచైర్మన్ గుండు రాములు మాజీ సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, మాజీఎంపీటీసీ బడుగు రమేష్, పున్న వెంకటేశం, సొసైటీ చైర్మెన్ వనం పురుషోత్తం, అప్పం రామేశ్వరం, జెల్ల శ్రీనివాస్, రాపోలు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే పూజలు

సిరిపురం గ్రామంలోని భక్తమార్కెండేయ స్వామి ఆలయంలో నిర్వహించిన భద్రావతీ సమేత భావనారుషి కల్యాణ మహోత్సవ వేడుకల్లో నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట మండల ప్రధానకార్యదర్శి పోచబోయిన మల్లేశం, మాజీ ఎంపీపీ నీల దయాకర్, మాజీ మార్కెట్ వైస్ చైర్మెన్లు బందెల రాములు, కమ్మంపాటి శ్రీనివాస్, వేమవరపు సుధీర్‌బాబు, ఎస్‌కే చాంద్, బండ శ్రీనివాస్‌రెడ్డి జాడ సంతోష్, మిర్యాల మల్లేశం, అప్పం శ్రీరాములు, నల్ల సైదులు, కూనూరు మహేష్, శ్రవన్, మధు పాల్గొన్నారు.

మైనార్టీ డిక్లరేషన్‌ను అమలు చేయాలి

భువనగిరిటౌన్ : ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రకటించిన మైనార్టీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండీ జహంగీర్ డిమాండ్ చేశారు. మంగళవారం భువనగిరి సుందరయ్య భవనంలో ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మైనార్టీ డిక్లరేషన్, వక్ఫ్ భూముల పరిరక్షణ, మైనార్టీల సమస్యలపై నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మైనార్టీ డిక్లరేషన్‌ను నమ్మి ముస్లింలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేశారన్నారు. ఆవాజ్ జిల్లా అధ్యక్షుడు ఎంఏ ఇక్బాల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తురక కాశీల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఇమాంపాషా, తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకుడు బట్టు రామచందర్, మైనార్టీ నాయకులు ఎగ్బాల్ చౌదరి ఎస్కే లతీఫ్, మహమ్మద్ అక్మల్, షేక్ హమీద్ పాషా, ఎండీ యాకూబ్ అలీ షేక్ ఖాసీ, ముక్తార్ హుస్సేన్, ఎండీ జహీర్, ఎండీ సలీం, ఎండీ అమీర్, ప్రజా ఫ్రంట్ నాయకులు మహేష్, యాదయ్య, నరసింహ, సాజిద్, రియాజ్, సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త నిరసనను జయప్రదం చేయాలి

భువనగిరిటౌన్ : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ బుధవారం నిర్వహించనున్న దేశవ్యాప్త నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని కార్మిక, రైతు సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం సీపీఐ జిల్లా కార్యాలయంలో కార్మిక, రైతు సంఘాల నాయకుల సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గోరేటి రాములు, ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్, నాయకులు కల్లూరి మల్లేష్, కళ్లెం అడువయ్య, గడ్డం నాగరాజు, పర్శ సుదర్శన్, సిద్దులు, మాయ కృష్ణ, సామల శోభన్ బాబు, సామల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

పీఎం నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం


నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

భువనగిరి : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ పట్టణశాఖ ఆధ్వర్యంలో మంగళవారం పీఎం నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, పట్టణ కమిటీ అధ్యక్షుడు రత్నపురం బలరాం, జిల్లా ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి, పట్నం శ్రీను, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, నాయకులు పడమటి జగన్మోహన్‌రెడ్డి, చందుపట్ల వెంకటేశ్వరరావు, నీలం రమేష్, భిక్షపతి, విజయకుమార్, నల్లమాస వెంకటేశ్వర్లు, శ్రీధర్, శ్రీనివాస్, రామకృష్ణ, కిషన్, క్రాంతి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను విస్మరించిన ప్రభుత్వాలు

వలిగొండ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల హామీలను విస్మరిస్తున్నాయని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో నిర్వహించిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, సలిగంజి వీరాస్వామి, ఎల్లంకి మహేష్, పెరబోయిన మహేందర్, ఎండి నయీమ్, సుద్దాల సాయి కుమార్, మొగుళ్ల శేఖర్ రెడ్డి, తోటకూర శేఖర్, బత్తిని నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం



అవగాహన కల్పిస్తున్న శిక్షకుడు సీత లక్ష్మణ్

భూదాన్‌పోచంపల్లి : సైబర్ నేరాలపై అవగాహన అవసరమని అపాక్ సైబర్ సెక్యూరిటీ జిల్లా శిక్షకుడు సీతాలక్ష్మణ్ అన్నారు. పట్టణ కేంద్రంలో మంగళవారం అపాక్ సైబర్ సెక్యూరిటీ, ఆసియా ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో సైబర్ మోసాలపై అవగాహన కల్పించారు. ప్రతిఒక్కరూ డిజిటల్ అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రైనర్ ఎంవీ రాజ్‌కుమార్, జిల్లా ట్రైనర్ సాగర్, నాయకులు చిక్క కృష్ణ, డబ్బీకార్ సాహేశ్, గంజి బస్వలింగం పాల్గొన్నారు.

రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం


కమిషనర్‌ను సన్మానిస్తున్న రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పురుషోత్తం రెడ్డి, డైరెక్టర్లు

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన రామలింగంను మంగళవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ పట్టణ శాఖ చైర్మన్ వెల్లంకి పురుషోత్తం రెడ్డి , చంద్ర శేఖర్, సుజావద్దీన్ ,యు భాస్కర్ రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సత్యనారాయణకు..

భువనగిరి : ఇటీవల భౌతిక శాస్త్రంలో డాక్టరేట్ అందుకున్న పట్టణంలోని శ్రీ లక్ష్మీనర్సింహ స్వామి డిగ్రీ కళాశాల అధ్యాపకుడు ఎస్ సత్యనారాయణను మంగళవారం కళాశాల అధ్యాపకులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపల్ రమేష్, అధ్యాపకులు కిష్టయ్య,బాల్‌రెడ్డి, సుధా, కనక బాలరాజు, సిద్దిరాములు, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

బెల్టు దుకాణాలపై పోలీసుల దాడి

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో మంగళవారం పోలీసులు పలు బెల్టు దుకాణాలపై దాడులు నిర్వహించారు. తంగడపల్లిరోడ్డులో బెల్టు దుకాణం నిర్వహిస్తున్న అంతటి అండాలు ఇంట్లో దొరికిన మద్యం, బీరు సీసాలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు సీఐ మన్మథకుమార్ తెలిపారు.

మున్సిపల్ ప్రత్యేకాధికారిని కలిసిన కమిషనర్

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ నూతన కమిషనర్‌గా నియామకమైన కె.సతీష్‌కుమార్ మంగళవారం కలెక్టరేట్‌లో మున్సిపల్ ప్రత్యేకాధికారి, జిల్లా అదనపు కలెక్టర్ గంగాధర్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి పూల మొక్క అందజేశారు.

క్యాన్సర్ వ్యాధిపై అవగాహన

బీబీనగర్: మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో మంగళవారం క్యాన్సర్ వ్యాధిపై అవగాహన సదస్సు నిర్వహించారు. క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో డీహెచ్‌ఓ శిల్పిని, వైద్యాధికారి మౌనికరెడ్డి, సుష్మ, భవాని, మనోహర, జోత్స్న, పద్మజ, శాంత కుమారి, శేఖర్‌రెడ్డి, ప్రభాకర్, ఆనంద్ పాల్గొన్నారు.

మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్టు

మోత్కూరు : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మంగళవారం తలపెట్టిన అసెంబ్లీ ముట్టడికి తరలివెళ్లకుండా మండలానికి చెందిన మాల మహానాడు నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయినవారిలో మాల మహానా డు రాష్ట్ర అధికార ప్రతినిధి బోడ బాబురావు ఉన్నారు.


చౌటుప్పల్ ట్రినిటీ హైస్కూల్‌లో సూర్య నమస్కారాలు చేస్తున్న విద్యార్థులు

విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికావొద్దు


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఇరిగేషన్ డీఈఈ కవిత

బొమ్మలరామారం : పరీక్షల సమయంలో విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికావొద్దని ఇరిగేషన్ డీఈఈ కవిత అన్నారు. పరీక్షల సమయంలో మానసి ఒత్తిడి అధిగమించడానికి తీసుకోవాల్సి జాగ్రత్తలపై మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీ హై స్కూల్‌లో పదవ తరగతి విద్యార్థులకు అవగాహన కల్పించారు. చదవు ఒక్కటే సమాజంలో అత్యున్నత స్థాయిలో నిలబెడుతుందన్నారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి, ఉపాధ్యాయ బృందం కృష్ణమూర్తి, రవీందర్, భాస్కర్, సుహాసిని, అశోక్, విజయభారతి, జ్యోతి పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి


పూజలు చేస్తున్న నాగం వర్షిత్ రెడ్డి, నాయకులు

చౌటుప్పల్ రూరల్: బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానని బీజేపీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి అన్నారు. మండలంలోని దండుమల్కాపురంలోని ఆంథోళ్ మైసమ్మ దేవాలయంలో మంగళవారం ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు దూడల భిక్షం, మండల అధ్యక్షుడు కైరంకొండ అశోక్, మున్సిపాలిటీ అధ్యక్షుడు కదారి కల్పన, రమణగోని శంకర్, కంది లక్ష్మారెడ్డి, పోలోజు శ్రీధర్‌బాబు, కట్ట కృష్ణ, చినుకని మల్లేశం, మునుగాల తిరుపతిరెడ్డి, బత్తుల జంగయ్య, పబ్బు వంశీ, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

యాదగిరిగుట్ట రూరల్: వరిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏఓ సుధారాణి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. యాసంగిలో వేసిన వరి పొలాల్లో కాండం కుళ్లు తెగులు కనిపించినట్లయితే ప్రతి లీటర్ నీటిలో హెక్సాకోనజోల్ 2.0 మిల్లీ లీటర్, ప్రొపికొనజోల్, 1ఎమ్ఎల్ లో కలిపి పిచికారి చేయాలన్నారు.

డీఎంహెచ్‌ఓకు వినతి

రాజాపేట : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో 24గంటల వైద్యం అందించాలని కోరుతూ పలువురు బీజేపీ నాయకులు మంగళవారం డీఎంహెచ్‌ఓ మనోహర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో గాండ్ల నర్సింగరావు, శేఖర్‌రెడ్డి, ఓంప్రకాష్, శ్రవణ్ పాల్గొన్నారు.

ఎంఈఓకు వినతి

బీబీనగర్: విద్యాసంస్థలు ముగియకముందే కొత్తగా అడ్మిషన్లు తీసుకుంటున్న మండలంలోని రాక్‌వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్ఎస్‌వీ నాయకులు మంగళవారం ఎంఈఓ సురేష్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో నగేష్, మున్నా, వంశీగౌడ్ పాల్గొన్నారు.

గోశాలలో జరుగుతున్న అక్రమాలపై చర్య తీసుకోవాలి

రాజాపేట : మండలంలోని చల్లూరు గ్రామంలోని గోశాలలో జరుగుతున్న అక్రమాలపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ వీహెచ్‌పీ, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో మంగళవారం ఎస్ఐ, తహసీల్దార్లకు ఫిర్యాదు చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గో సంరక్షక్ దళ్ సభ్యులు, అధికారులు అక్రమంగా తరలిస్తున్న గోవులను పట్టుకుని గోశాలకు పంపిస్తుంటే ఆ గోవులను సంరక్షించకుండా ఇతర కబేళాలకు తరలిస్తున్నారని ఆరోపించారు. ఫిర్యాదు చేసిన వారిలో వీహెచ్‌పీ మండల అధ్యక్షుడు భోగ జ్ఞానేందర్, కార్యదర్శి ఇమ్మడి ఓంప్రకాష్, మార్క శ్రవణ్, సంతోష్‌రెడ్డి, సట్టు నాని, ప్రకాష్, రమేష్, నవీన్, గణేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలని వినతి


వినతిపత్రం ఇస్తున్న నాయకులు

రామన్నపేట : రామన్నపేట రైల్వేస్టేషన్‌లో నారాయణాద్రి, ఫలక్‌నామా ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలని కోరుతూ బీజేపీ జిల్లాకౌన్సిల్ మెంబర్ పల్లపు దుర్గయ్య మంగళవారం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సెక్రటరీ శ్రీనివాస్ మల్లాదిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఆయనవెంట ఎస్సీమోర్చా మండల అధ్యక్షుడు రాపోలు రమేష్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు బోనగిరి వెంకటేశం పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

పాలడుగులో అండర్‌పాస్ నిర్మించాలి

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామం నుంచి వెళ్తున్న జాతీయ రహదారిపై అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో మంగళవారం తహసీల్దార్ డి.రాంప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, నాయకులు దడిపల్లి ప్రభాకర్, పిట్టల చంద్రయ్య, కొంపెల్లి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా పన్నాల గోపాల్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం

భువనగిరి : నల్లగొండ – వరంగల్ – ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పన్నాల గోపాల్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని పలు పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు. ప్రచారం నిర్వహించిన వారిలో వీరనాయక్, సాగర్, జగన్నాధం, వినాయక్ తదితరులు పాల్గొన్నారు.